కర్నూలు | నంద్యాల
వార్త
8 జనవరి , 2024 సోమవారం పేజీలు 4

క్రీడా స్ఫూర్తిని విధుల్లో కొనసాగించండి - ఎస్పీ కృష్ణకాంత్

: పోలీస్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమం
: క్రీడల్లో గెలిచిన విజేతలకు మెడల్స్, మెమెంటోలు

కర్నూలు, జనవరి 07, ప్రభాతవార్త :

పోలీసు క్రీడలలో పాల్గొన్న అందరు క్రీడా స్ఫూర్తిని, క్రమశిక్షణను ప్రదర్శించారు... ఇదే స్ఫూర్తిని విధుల్లో కూడా కొనసాగించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ పిలుపునిచ్చారు. రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్పోర్ట్స్ మరియు గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమం ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కవాతు మైదానంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ హాజరయ్యారు. మార్చ్ ఫాస్ట్ చేసిన పోలీసు క్రీడాకారుల నుండి ఆయన గౌరవందనం స్వీకరించారు. 100 మీటర్ల ఫైనల్ పరుగును జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల విధులలో కూడా అందరూ బాగా కృషి చేసి టీం వర్క్ గా పని చేయాలన్నారు. క్రీడల్లో కనపరచిన స్ఫూర్తిని ముున్ముందు విధుల్లో కూడా కొనసాగించాలన్నారు. ఒత్తిడిని దూరం చేయాలంటే క్రీడలతోనే సాధ్యమన్నారు. వ్యాయమానికి రోజూ కొంత సమయం కేటాయించి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. ఈ పోలీసు స్పోర్ట్స్ మీట్స్‌లో 4 సబ్ డివిజన్లు, ఆర్మడ్ రిజర్వుడు పోలీసు అధికారులు, మొత్తం 105 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 1500 మీటర్స్, 800 మీటర్స్, 400 మీటర్స్, 200 మీటర్స్, 100 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్ , జావెలిన్ త్రో, గేమ్స్, ఈవెంట్స్ లలో గెలుపొందిన వారికి ఎస్పీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, డిఎస్పీలు విజయ శేఖర్, నాగభూషణం, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ట్రైనీ డిఎస్పీ భావన, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా, ఆర్ ఐలు రమణ, పోతల రాజు, శివారెడ్డి, రవి కుమార్, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి మహాసభను.. విజయవంతం చేద్దాం

- లక్ష మంది జనసమీకరణకు భారీ ఏర్పాట్లు

2లో

ఆళ్లగడ్డ, జనవరి 7, ప్రభాతవార్తః

ఆళ్లగడ్డలో ఈనెల 9వ తేదిన 25 సంవత్సరాల తరువాత జరగనున్న చంద్రబాబు నాయుడు మహాసభను కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛదంగా తరలివచ్చి జయప్రదం చేయాలని మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ పేర్కొన్నారు. ఆదివారం తమ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ సుమారు లక్ష మందితో ఆళ్లగడ్డలో జరగనున్న బహిరంగ సభకు జిల్లాలోని అన్ని ప్రాంతాల నుండి నాయకులు, కార్యకర్తలు తరలివస్తున్నట్లు తెలిపారు. మీడియా విఐపి గ్యాలరీలతోపాటు 15 వేల మందికి సీటింగ్‌కూడ ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతే్యక వాలంటీర్లు ఏర్పాటు చేశామన్నారు. భూమా ఘాట్ వద్ద 10 నుండి 12 ఎకరాల స్థలంలో సభా వేదికను నిర్మిస్తున్నామని సభలో పాల్గొన్నవారందరికి అన్ని వసతులు అందు బాటులో ఉంచుతామన్నారు. చంద్రబాబు నాయుడు హెలిక్యాప్టర్‌లో మధ్యాహ్నం 4.30 ఆళ్లగడ్డకు చేరుకుంటారని ప్రజలు మాత్రం 2 గంటల ముందే సభ స్థలికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.

అజాత శత్రువులు.. ఒకే వేదికమీద నిలుస్తారా..!?

- **చిరకాల శతృత్వం మరచి కలిసి పోతారా?**
- **ఒకే వరలో మూడు కత్తులు ఇముడుతాయా?**
- **వేదిక కానున్న ఆళ్లగడ్డ రా.. కదలిరా సభ**

రాయలసీమలో అస్తులు, పోయిన ప్రాణాలు పోగొట్టుకున్నా.. పరువు ప్రతిష్ట కోసం ఎంతకైన తెగిస్తారు దాని కోసం ఎంతో మంది అసువులుబాశారు. ఫ్యాక్షన్‌కు వుట్టినిళ్లులాంటిది ఆళ్లగడ్డ ఈ గడ్డలో ఎంతో మంది తమ ప్రాణాలు సైతం పరువు కోసం ప్రతిష్ట కోసం పోగొట్టుకున్నారు. ఇక్కడ రాజకీయం కూడా దానిపైనే అదార పడి ఉంటుంది. ఇక్కడ పార్టిలు ముఖ్యం కాదు నాయకుల వర్గం. అ వర్గ పోరుతోనే పార్టిల నాయకులు జయాపజయాలు అదార పడి ఉంటాయి.ఎవరు విజయం సాదించినా స్వల్పసంఖ్య మాత్రం చాలా చిన్నదిగా ఉంటుంది,కాని బారీగా ఉండదు.. అలాంటి ప్యాక్షన్ గడ్డలో రెండు మూడు పార్టిలకు చెందిన ముగ్గురు నాయకులు ఒకే వేదికపై కూర్చోనున్నారు. ఇదిసాద్యమా ముగ్గురు ఒకరిపై ఒకరు కత్తులు దూచుకున్నావారే..! ఒకరి పతనం మరోకరు కోరుకున్నవారే అలాంటి నాయకులు ఒక వరలో నేడు మూడుకత్తు ఇముడ నున్నాయంటే అందరి దృష్టి ఆవేదికపైనే పడింది అది ఎక్కడే కాదు. ఈనెల 9వ తేదిన ఆళ్లగడ్డలో జరుగనున్న రా కదలిరా చంద్రబాబునాయుడు బహిరంగ వేదికనే..!

నంద్యాల, జనవరి7, ప్రభాతవార్తప్రతినిధి

ఆళ్లగడ్డ అంటే ప్యాక్షన్‌కు పెట్టింది పేరు ఇక్కడ ఒక నాడు భూమా గంగులు వర్గాలకు అదిపత్య పోరు జరిగింది.ఈ పోరుతో ఎంతో మంది ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఇందులో బాగంగా భూమా నాగిరెడ్డి, అయన అత్మగా చెపుకుంటున్న ఎవిసుబ్బారెడ్డి ఒక వర్గము అయితే గంగుల కుటుంబము మరో వర్గంగా రూపుదాల్చింది. వారి కంటే ముందుగా భూమా బాలిరెడ్డి గుంగుల తిమ్మారెడ్డిల మద్య అదిపత్య పోరు కొనసాగింది అన ంతము భూమా బాస్కరరెడ్డి, భూమాశేఖరెడ్డి,గంగులు సుబాస్‌రెడ్డి ప్రబాకరరెడ్డి ప్రతాపరెడ్డిల మద్య సాగింది, అనంతరము భూమా నాగిరెడ్డి ప్రతాపరెడ్డి ప్రభాకరెడ్డిలతో రాజకీయల వర్గ పోరు కొనసాగింది.ప్రస్తుతమయు గుంగుల నాని, భూమా అఖిలప్రియ, భూమావిఖ్యాత్‌రెడ్డిల మద్య రాజకీయ, వర్గ పోరు కొనసాగుతుంది. వీరిద ఇఅలా ఉంచితే భూమా నాగిరెడ్డి ఉన్న సమయంలో నాగిరెడ్డికి ఇరిగెల వర్గానికి కూడా అదిపత్య పోరు కొంత మేర సాగింది.భూమానాగిరెడ్డి ఉన్నంత కాలము ఎవిఒ భూమా అత్మగా పలిచేవారు అయన కూడా నాగిరనెడ్డి గురు అనే వాడు అలాంటిది నాగిరెడ్డి మరణము అనంతలము అఖిలప్రియ ఎవితో విబేదించింది.దీనితో ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే స్థాయికి వచ్చారు. ఒకానోక సమయంలో ఎవిని హత్య చేయించడానికి అఖిల పూనుకుందని ఎవి అరోపనులు చేశాడు అలాగే నారా లోకేస్ పాదయాత్రో ఎవిపై అఖిల మద్య బారీగా ఘర్షణ చోటు చేసుకుంది.ఇలా ఎవరికి వారు యనునా తీరు అనే రీతిలో ఉన్న ముగ్గురు ముగ్గేరే అనే రీతిలో ఉన్న సమయంలో 2024ఎన్నికలు రానే వచ్చాయి. అయితే వ్యక్తిగతంగా ముగ్గురికి వైరము ఉన్న పార్టి పరంగా తన తండ్రి అత్మగా పిలుస్తున్న ఎవి కూడా తెలుగు దేశంలో ఉంటున్నారు. దీనికి తోడు పార్టి పరంగా జనసేన తెలుగు దేశంతో పొత్తులోఉంది. ఇరిగెల జనసేన పార్టి..

● వివరాలు 2లో

బదిలీల పైరవీలపై విచారణ

- డీఈఓ రంగారెడ్డి

కర్నూలు, జనవరి 7, ప్రభాతవార్త :

కర్నూలు జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి పైరవీలు జరిగాయనే విషయంపై విచారణ చేపడుతున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి తెలిపారు. డిసెంబర్ నెల 31వ తేదీన "వార్త" దినపత్రికలో "టీచర్ల బదిలీలలో పైరవీలు..?" అనే శీర్షికన వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. సదరు శీర్షికలో ఒక అధికారి ఇంటి వద్ద బదిలీల ప్రక్రియ జరిగిందని రాయడాన్ని ఆయన అంగీకరించారు. కార్యాలయంలో బదిలీల ప్రక్రియ జరిగితే ఉపాధ్యాయులు గుంపులుగా కార్యాలయానికి వస్తారనే ఉద్దేశంతో ఇంట్లో జరిపారని ఆయన తెలిపారు. బదిలీలకు సంబంధించి పెద్ద ఎత్తున డబ్బులు చేతిలో మారాయనే విషయంపై ఆయన వివరణ ఇచ్చారు. ఆరోపణలపై విచారణ చేస్తున్నామన్నారు. ఆధారాలు ఉంటే చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని డిఈఓ రంగారెడ్డి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. "వార్త" దినపత్రిక కథనం ఆధారంగా కార్యాలయంలో సమగ్ర విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి పనులు జరగకుండా చర్యలు తీసుకుంటామని డీఈఓ రంగారెడ్డి స్పష్టం చేశారు.

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను

- టీజీ భరత్

కర్నూలు న్యూసిటి, జనవరి 7, ప్రభాతవార్తః

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్యాఇన్‌లో 52వ వార్డు ఎల్‌బిఎస్ నగర్ వాసులు లక్ష్మీనారాయణ, ఆదినారాయణ బృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్,తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షులు అబ్బాస్ అధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకులు ఎద్దుపెంట అంజి వైసీపీని వీడి తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం రోజా, ఇందిరాగాంధీ నగర్‌లకు చెందిన పలువురు యువకులు సురేష్, మధు, వంశీలతో పాటు పలువురు మహిళలు, మన్సూర్, అలీఖాన్ అధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టీజీ భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కర్నూలులో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడంతో పాటు ఈప్రాంతాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తానని హామి ఇచ్చారు. తాను ఇతరుల మాదిరిగా మాటలు చెప్పకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తానన్నారు. తన తండ్రి టీజీ వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు కర్నూలు ఎంతో అభివృద్ధి చేశారని తనను గెలిపిస్తే మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంకా అభివృద్ధి చేస్తానని తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకోస్తామన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కలిస్తామని హామి ఇచ్చారు. పార్టీలో చేరినవారిలో 52వ వార్డుకు చెందిన లక్ష్మన్న, జగదీష్, వెంకటేశ్వర్లు, గోపి, చిన్నా, శ్రీను, డేవిడ్‌పాల్ తదితరులున్నారు.ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ, రఫీక్, సద్దాం, జరీనా, రజియా తదితరులు

వ్యక్తి దారుణ హత్య..!

తుగ్గలి,జనవరి 7,ప్రభాతవార్త

మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ రైల్వేస్టేషన్ పాత ఎంట్రన్స్ వద్ద పూజారి రాము(57)అనే వ్యక్తి శనివారం రాత్రి దారుణ హత్యకు గురికావడం జరిగిందని కుటుంబ సభ్యులు పూజారి లెనిన్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున తెలిపారు. హత్యకు గురైన వ్యక్తికి పెళ్లికాలేదని,అతడు గత 20సం॥ల నుండి మతిస్థిమితం సరిగా లేక పిచ్చివాడిగా గ్రామంలో తిరుగుతూ ఉండేవాడని అతడు ఇంటర్మీడియట్ పూర్తి చేసి కర్నూలు జిల్లా రాడికల్(ఆర్ఎస్‌యు) స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్‌గా పని చేశాడని,అలాగే కర్నూలు జిల్లా నల్లమల్ల భువనాజీ దళంలో దళ కమాండర్‌గా పనిచేస్తూ 1991లో

అప్పటి కర్నూలు జిల్లా ఎస్పీ ఎదుట సరెండరై జనజీవన స్రవంతిలో కలిసిపోయి సాధారణ జీవనం గడిపేవాడని అయితే గత 20సం॥లుగా అతనికి మతిస్థిమితం సరిగా లేక అనారోగ్యంతో గ్రామంలోనే తిరుగుతూ ఆకలి వేసినప్పుడు వరుసకు తమ్ముడైన పూజారి రామాంజనేయులు ఇంట్లో భోజనం చేసేవాడని అలాగే తనకు నచ్చిన వారి వద్ద ఏవైన ఆహార పదార్థాలు అడిగి తీసుకుని తినేవాడని రాత్రి వేళలో ఎక్కడబడితే అక్కడ నిద్రించేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. శనివారం తన సొంత పనిపై పత్తికొండలో ఉండగా తన తమ్ముడి వరుసైన పూజారి రామాంజనేయులు రాత్రి వేళలో ఫోన్ చేసి పూజారి రామును పెండేకల్లు రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతంలో తిరుగుతుండగా చూశానని రాత్రి 9గంటల సమయంలో పాత ఎంట్రన్స్ ముందు బాగాన వేపచెట్టు కింద పడుకుని ఉండగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బండరాయిఇతో కొట్టి చంపారని తన అన్నను బండరాయితో కొట్టి చంపిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశామని వారిచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

"బనగానపల్లె టీడీపీలో.. కలకలం ..!"

- **టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి రాజీనామా బాట ..!**
- **అదే బాటలో మరి కొంత మంది బనగానపల్లె టీడీపీ నేతలు**
- **అభినేత పర్యటన ముందు టీడీపీలో అలజడి ..**
- **బీసీపై అసంతృప్తితో పలువురు సీనియర్ తెలుగు తమ్ముళ్లు**
- **2014ఎన్నికల అనంతరం దూరంగా బంధుగణం ..**

నంద్యాల జిల్లాలో తెలుగుదేశం పార్టీ అభినేత ఎన్నికల శంఖరావం పూరించడానికి ఈనెల 9వ తేదిన అడుగు పెడుతుండగా బనగానపల్లె టీడీపీలో కలకలం చెలరేగుతోంది. బీసీ జనార్ధన్‌రెడ్డి సమీప బంధువు, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఆ పార్టీకి సోమవారం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో బనగానపల్లె తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి బాటలో మరింత మంది బనగానపల్లె నియోజకవర్గంలోని టీడీపీ నేతలు నడవనున్నారని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న సమయంలో, పార్టీ అభినేత జిల్లా పర్యటన ముందు టీడీపీలో అలజడి తెలుగుదేశం పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది.

● వివరాలు 2లో

కొలిమిగుండ్ల, జనవరి7, ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి 2019ఎన్నికల ఓటమి తరువాత పలువురు సీనియర్ టీడీపీ నేతలు ఆయనకు దూరమవుతూ వచ్చారు. బనగానపల్లె, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల, సంజామల మండలాల్లో గత ఇరవై ముప్పై సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరించిన పలువురు సీనియర్ నాయకులు బీసీ పై అసంతృప్తితో రగిలిపోతున్నట్లు చాలా కాలంగా రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది. సంజామల, కోవెలకుంట్ల కొలిమిగుండ్ల మండలాల్లో టిడిపిలో కీలకంగా వ్యవహరించిన నేతలు సొతం చాలా కాలంగా బీసీ పర్యటనలకు, పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. గతంలో టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పై బహిరంగంగానే విమర్శలు చేస్తూ టీడీపీలో అసంతృప్తి నేతలకు తాను నాయకత్వం వహిస్తానంటూ ప్రకటించిన

ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో టీడీపీ పార్టీకి సోమవారం రాజీనామా చేస్తున్నట్లు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ప్రకటించడంతో అసంతృప్తి నేతలు మరికొంత మంది అదే బాట పట్టనున్నారా అనే చర్చ బనగానపల్లె టీడీపీలో జోరుగా కొనసాగుతుంది. రాజీనామా అనంతరం తన భవిష్యత్తు కార్యచరణ ప్రకటిస్తానని ఆయన పెర్కొన్నారు. పార్టీ అధినేత కీలక పర్యటన ముందు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పార్టికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడం రాజకీయ వ్యూహంలో భాగంగా పలువురు చర్చించుకుంటున్నారు. సహజంగా అసంతృప్తులు,అసంతృప్తి

డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

- ఎస్సీ, ఎస్టీ, బిసిలకు పెద్ద పీట
- తెదేపా మాయగాళ్లు వస్తారు జాగ్రత్త

నంద్యాల క్రైం, జవనరి 7, ప్రభాతవార్తః

డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాఅవిష్కరణ, స్మృతివనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే, వైయస్‌సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా పిలుపునిచ్చారు. ఆదివారం వైయస్ఆర్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఈసందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగా విజయవాడలో ఈనెల 19న రూ.400 కోట్లతో అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈబృహత్తర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ

నేతలు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల కోసం డా.అంబేద్కర్ అశయసాధనకు జీవితం ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిసో్తందన్నారు. రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమానికి అనేక సంస్కరణలకు అమలు శ్రీకారం చుట్టారన్నారు. ఈనెల 7 నుండి 12వ తేది వరకు నియోజకవర్గ స్థాయి నుండి సచివాలయ పరిధిలో సమావేశాలు నిర్వహించి ఆ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు, ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించాలన్నారు. విగ్రహాలు లేని ప్రాంతాల్లో చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించాలన్నారు. టిడిపి ప్రభుత్వ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలు సంక్షేమ పథకాలకు నోచుకోలేదని అరోపించారు. ఎన్నికలు వస్తున్నాయి. తెదేపా నాయకుల కళ్ళబొల్లి మాటలు నమ్మొద్దని విమర్శించారు. ఆదిచేస్తాం ఇదిచేస్తామని చెప్పి ఎన్నికల అనంతరం తుస్‌మణి జారిపోతారని విమర్శించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఇసుఫ్ బాష, జిల్లా ఎస్సీ అధ్యక్షులు వెంకటరమణ, ఆళ్లగడ్డ అబ్జర్వర్ నరసింహారెడ్డి, బిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ శివశంకర్, మైనార్టీ నాయకులు బాబులాల్, వైసీపీ నాయకులు రామలింగారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండ నడిపు సుంకన్న, మాజీ జడ్పీటిసి సూర్యనారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృత్‌రాజు, జాకీర్ వుశేన్, పండు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నుండి కోలుకోవడంలో రిహాబిలిటేషన్

- **అన్నివ్యాధుల వారికి రిహాబిలిటేషన్ సేవలు**
- **రాయలసీమలోనే ఏకైక రిహాబిలిటేషన్ సెంటర్**
- **ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు**

కర్నూలు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్తః

వాధులను అధిగమించడంలో రిహాబిలిటేషన్ థెరపీ, ఫిజియోథెరఫి దోహదం చేస్తుందని కిమ్స్ హాస్పటల్ కర్నూలు ఎండి డా.సుధాకర్, డా రఫీక్, కిమ్స్ హరితం బ్లాక్‌లో 5వ వారి్షకోత్సవాన్ని పురస్కరించుకొని తెలిపారు. ఈసందర్భంగా కిమ్స్ కర్నూలు యూనిట్ హెడ్ డాక్టరు సునీల్ మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో అన్ని రకాల సౌకర్యాలతో చిన్నపిల్లలు పెద్దలకు ఒకేచోట రిహాబిలిటేషన్ కర్నూలు కిమ్స్ హాస్పటల్‌లో ఉందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. రాయలసీమలోని అన్ని జిల్లాలకు చెందిన వారు అంతేకాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడ ఇక్కడికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారని పేర్కొన్నారు. మాటలు రాని పిల్లలకు ఇక్కడ ప్రతే్యక స్పిచ్ థెరపి నెర్పిస్తారని తెలిపారు.అంతేకాకుండా న్యూరో రిహాబిలిటేషన్, కార్డియో రిహాబిలిటేసన్ సదుపాయం కలిగి ఉందన్నారు. అనంతరం చిన్నపిల్లల న్యూరాలజిస్టు డా.శ్వేతా రాంపల్లి మాట్లాడుతూ ఇటీవల కాలంలో చిన్న పిల్లలకు అనేక రకాలైన న్యూరో సమస్యలను చుస్తున్నామన్నారు. ఫిట్స్ అరుదైన న్యూరో సమస్యలకు విజయవంతంగా చికిత్స అందించామని తెలిపారు. రిహాబిలిటేషన్‌లో డా. ఆజర్ మెగావతి కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రిహాబిలిటేషన్‌లో చికిత్సపొందిన చిన్నారులు చేసిన డ్యాన్సులు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో చికిత్సపొందిన చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బైరెడ్డి సిద్దార్థరెడ్డి సమక్షంలో.. వైసిపిలో చేరిన యువకులు

నందికొట్కూరు జనవరి 7,ప్రభాతవార్త:

పట్టణంలోని హాజీ నగర్‌కు చెందిన యువకులు ఉస్మాన్‌బేగ్, లడ్డు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్ మరియు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డిసిద్దార్థరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అందరు కలిసి కట్టుగా పార్టీ అభివద్ధి కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, నంద్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఉస్మాన్‌బేగ్, టౌన్ యూత్ వింగ్ అధ్యక్షులు లడ్డూ, పట్టణ ఉపాధ్యాక్షులు చింతా విజ్జి, సచివాలయ జెసియస్ కన్వీనర్ అబుబక్కర్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అజాత శత్రువులు.. ఒకే వేదికమీద నిలుస్తారా..!?

(మొదటి పేజీ తరువాయి) : కన్నినరుగా అళ్లగడ్డకు కొనసాగుతున్నారు. ఇలాంటి తరుణంలో ఈనెల 9 వ తేదిన జాతీయ తెలుగు దేశం పార్టి అధ్యక్షులు నారాచంద్రబాబునాయడు అళ్లగడ్డలో రా కదలిరా అనే పేరుతో బారీ బహిరంగ సభ ఏర్పాటు నిర్ణయం తీసుకోవడము తో తెలుగు దేశం పార్టి ఇంచార్జి అయిన భూమా అఖిలప్రియ బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నారు.. ఈమెకే తెలుగు దేశం పార్టి టికెట్టు అంటున్నారు. అయితే పొత్తులో బాగంగా జనసేనకు టికెట్టు వస్తుందని అ పార్టి నాయకులు. ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే బారీ సభకు వేదిక అళ్లగడ్డ కావడముతో మాదే సీటు అనే రీతిలో భూమావర్గ ఉంది. దానిని అలా ఉంచితే 9 వ తేదిన ముగ్గురు ప్రత్యర్థులు ఒకే వేదిక మీద ఎలా అనే దానిపైన చర్చ కొనసాగుతుంది. అయితే రాజకీయాల్లో 40సంవత్సరాల అపార అనుభవము కలిగిన బాబు ఎంతో మందిని ఇలాంటి వారికి డీల్ చేసిన వ్యక్తి ముగ్గురిని డీల్ చేయలేడా అనే రీతిలో ఉన్నారు. చూద్దాం. ఈ మూడు కత్తులను ఒకే వరలో ఎలా ఇమిడింప చేస్తారో దానికి చాలా సమయం కూడా లేదు ఇక కేవలము 24గంటలు మాత్రమే ఉంది అలాగే ఇక్కడే నంద్యాల జిల్లా నాయకుల భవితవ్యం తేలనుందనే ప్రచారము ఉంది, నంద్యాల టికెట్టు విషయంలో ఫరూక్, భూమా బ్రహ్మానందిరెడ్డి మద్య వార్ కొనసాగుతుందిఇద్దరి మద్య చాలా తర్జన భర జ్జన ఉంది దాని విషయం కూడా అళ్లగడ్డలో తేలుతుందని అందరు అంటున్నారు. మరి అందరి ఊహలను బాబు తీరస్తాడా; లేక సభ ముగించుకుని మౌనంగా వెళ్లుతాడో 24గంటల్లో తేలిపోతుంది చూద్దాం ఏమి జరుగుతుందో?

టిడిపి మహాసభను.. విజయవంతం చేద్దాం

(మొదటి పేజీ తరువాయి) : ఆళ్లగడ్డ పర్యటనకు చంద్రబాబు నాయుడు రావడం జరిగింది. మళ్లీ 25 సంవత్సరాల తరువాత ఆళ్లగడ్డకు వస్తున్న చంద్రబాబు రాకకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నారా లోకేష్ యువగళం పాదయాత్రను కొందరు అడ్డగించారని అలాగే ఈ సభను కూడ విఫలం చేయడానికి ప్రయత్నాలు చేస్తారని టిడిపి కార్యకర్తలు సమన్వయం పాటించాలని కోరారు. రాయలసీమ అంతా ఆళ్లగడ్డ వైపు చూసేవిధంగా ఈ సభను నిర్వహిస్తున్నామని పండుగ వాతావరణంలో జరిగే ఈ మహాసభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. వైకాపా ప్రభుత్వం అనుసరిస్తున్న విధనాలకు నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు, పారిశుద్ధ్య కార్మికులు చంద్రబాబు నాయుడును కలిసి వినతిపత్రం అందించే అవకాశం కల్పించామన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభిమానులను అందరిని పిలువడం జరిగిందని ముఖ్యమైన నాయకులను కూడ కలుపుకొని ముందుకు సాగుతామని ఆమె తెలిపారు. ఈసమావేశంలో శిరివెళ్ళ మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ ఉశేన్‌బాష, రామా శ్రీనివాసరెడ్డి, మురళీ పాల్గొన్నారు.

" బనగానపల్లె టీడీపీలో కలకలం ..!"

(మొదటి పేజీ తరువాయి) : నేతలు అధికార పార్టీలో ఎక్కువగా ఉంటారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి పట్ల వ్యతిరేక భావనతో పలువురు సీనియర్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు దూరంగా ఉండడం గమనార్హం. పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రాజీనామా అనంతరం బనగానపల్లె టీడీపీకి మరిన్ని రాజీనామాలు ఉంటాయంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అధికార పార్టీని గట్టిగా ఢీకొట్టాల్సిన ప్రతిపక్షం అసంతృప్తులతో రగులుతుండడం బనగానపల్లె టీడీపీ నాయకులు, కార్యకర్తలను అంతర్మథనంలో పడేస్తుంది. టీడీపీలో పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి రాజీనామా ఎటు దారితీస్తుందోనని టీడీపీ వర్గాల్లో చర్చ సాగుతుంది. రాజీనామా అనంతరం పోతిరెడ్డివెంకటసుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరే అవకాశం ఉందంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వం బెదిరింపు చర్యలను మానుకోవాలి

- అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్

చాగలమర్రి, జనవరి7, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల ఉద్యమం పై బెదిరింపు చర్యలకు పాల్పడి కక్ష సాధింపు ధోరణి వహిస్తూ ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం మానుకోవాలని హెచ్చరిస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, ఏఐటీయుసీ, సీఐటీయు సంఘాల నాయకురాళ్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు ఆదివారం ఎస్మా జీవో ప్రతులను దీక్ష శిబిరం ఎదుట తగులబెట్టి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ రాష్ట్ర కౌన్సిల్‌మెంబర్ చంద్రకళ మాట్లాడుతూ గత 28 రోజులుగా కుటుంబాలను, పిల్లలను వదిలి, నిద్రహారాలను మాని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనుకరించు జగనన్న అని వివిధ రూపాల్లో నిరసన దీక్షలు చేస్తూ రెండు చేతులు జోడించి వేడుకుంటుంటే అలాంటి మా పై ఎస్మా చట్టాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నరన్నారు. తమకు ఎటువంటి ముందస్తు అరెస్ట్ వారంటీ లేకుండా అరెస్ట్ చేస్తామని చెప్పడం దారుణమన్నారు. తమకిచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు గుత్తి నరసింహులు, బీసీ సంఘం నాయకులు లక్ష్మినారాయణగౌడ్, కృష్ణయ్య యాదవ్, పీరయ్య, చిన్ని కృష్ణ, ఏఐటీయుసీ, సీఐటీయు నాయకురాళ్లు సంజమ్మ, నాగమణి, ఇందుమతి, అసనమ్మ, సుజాత, హసీనా, గుర్రమ్మ, మేరీ జ్యోతి, పలు గ్రామాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వర్ణోత్సవం

- స్థూపాన్ని ఏర్పాటుచేసిన పూర్వవిద్యార్థులు

పత్తికొండ, జనవరి7, ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కళాశాల స్వర్ణోత్సవాలను పూర్వవిద్యార్థులు ఆదివారం నిర్వహించారు. పత్తికొండలో 1971వ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను స్థాపించారు. అప్పటి నుండి ఈ కళాశాలలో ఎంతో మంది విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థితికి చేరారని పూర్వ విద్యార్థులు తెలిపారు. అలాగే స్వర్ణోత్సవాలను పురస్కరించుకుని కళాశాల ఆవరణంలో స్థూపాన్ని పూర్వవిద్యార్థులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వీరేశప్ప, సాయిబాబా, రాంమోహన్‌లు ఇతర పూర్వ విద్యార్థులు కలుసుకుని వారి యోగక్షేమాలను తెలుసుకుని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠానికి పశుగ్రాసం విరాళం

మంత్రాలయం, జనవరి 7, ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాలకు కర్ణాటక భక్తులు పశుగ్రాసాన్ని ఆదివారం విరాళంగా అందజేశారు. వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం, రాయచూరు జిల్లా, శిరువార్ నియోజకవర్గం ఎన్.డాక్టర్ క్యాంపుగ్రామానికి చెందిన రైతులు సుమారు రూ.2 లక్షలు విలువగల 14ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని వైసిపి మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో విరాళంగా ఇచ్చారు. ముందుగా ఈ పశుగ్రాసానికి శ్రీమఠం ఆవరణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోశాలకు సమర్పించారు.

బ్లాక్‌మెల్ చేసి అత్యాచారం చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలి

: మహిళ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి

: న్యాయం జరగకపోతే మహిళ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు

ఆత్మకూరు జనవరి7, ప్రభాతవార్త:

మహిళలను వేదించి బ్లాక్‌మెల్ చేసి అత్యాచారం చేసిన వ్యక్తిని తక్షణమే అరెస్టు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళ ఐక్యవేదిక వ్యవసాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు ముడియం సునిత, ప్రధాన కార్యదర్శి కటిక బానులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని ఓ మహిళను వేదింపులకు గురి చేసి బ్లాక్‌మెల్ చేసి బైక్‌పై ఎక్కించుకోని గిద్దలూరు వైపు తీసుకెళ్లి నిర్జీవ ప్రదేశంలో అత్యాచారం చేసి ఆపై దాడి చేసి నిందుతుడు మహిళను చంపే ప్రయత్నం చేయడం జరిగిందని అన్నారు. ఆత్మకూరు పట్టణంలో బాదితురాలు ఇంటి దగ్గరకు వెళ్లి ఆమెను పరామార్శించి ఆమెకు ధైర్యం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం బాధితురాలు తండ్రితో కలసి నిందుతుడుపై స్థానిక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయాలని పిర్యాదు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళ సంఘం నాయకురాలు మాట్లాడుతూ నమ్మి మహిళలు వస్తే అత్యాచారం చేసి ప్రాణాలు తీసే విదంగా దాడిలో తీవ్రగాయాలపాలైన బాధితురాలు తన జీవితం నాశనం చేసిన వ్యక్తిపై చట్టపరంగా పోరాటం చేయడానికి మహిళ ఐక్యవేదిక అండగా ఉంటుందని బాదితురాలుకు భరోసా కల్పించారు. ఆత్మకూరు ప్రాంతంలో మహిళలపై దాడులు విపరితంగా పెరిగిపోతున్న పోలీసు యంత్రాంగం చోద్యం చూడడం బాధకరమని అన్నారు. బాధితురాలును ప్రేమ పేరుతో మోసం చేసి లైగికంగా వేదింపులకు గురి చేస్తూ తలిదండ్రులకు తెలిస్తే చదువును మానిపించి ఇంట్లో కూర్చోపెడతారని భయపడిన బాదితురాలను తన బాధను ఎవరికి చెప్పలేక నమ్ముకున్న వ్యక్తే బ్లాక్‌మెల్‌కు తలవంచి నిందుతుడు వెంట వెళ్లిందన్నారు. బాదితురాలను ప్రేమ పేరుతో మోసం చేసిందికాక లైంగిక వేదిస్తూ మహిళ జీవితంతో చలగాటం ఆడిన నిందుతుడును అరెస్టు చేయలేనిపక్షంలో మహిళ ఐక్యవేదిక ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుంది ఆమె తెలియజేశారు.

మైపర్ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం

కర్నూలు విద్య, జనవరి 7, ప్రభాతవార్త:

కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేయుచున్న కాసర్ల సురేష్‌కు జేఎన్టియూ అనంతపూర్ వైస్ ఛాన్సులర్ గారిచే డాక్టరేట్ ప్రధానం చేయబడింది. 13వ కాన్వకేషన్ సందర్భంగా పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేయడం జరిగింది. ఈసందర్భంగా మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టరు డా. ఆదిమూలపు సతీష్ అధ్యాపకున్ని ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టరు డా సెట్లా సతీష్, ప్రిన్సిపాల్ డా.జే రవికుమార్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మోడల్‌స్కూల్ విద్యార్థులు

బండిఆత్మకూరు, జనవరి 7, ప్రభాతవార్త: మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు చేక్‌ముఖీ పోటీల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫీ తెలిపారు. ఆదివారం నంద్యాల జిల్లాలోని గురురాజ ఇంగ్లీషుమీడియంలో జరిగిన జిల్లాస్థాయి చెక్‌ముకి పోటీల్లో బండిఆత్మకూరు మోడల్‌స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయినట్లు వారు తెలిపారు. 10వ తరగతికి చెందిన కార్తీక్, 9వ తరగతి మేఘన, 8వ తరగతి భరత్, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి పోటీలు వారు నిర్వహించారు. రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్‌టాలెంట్ టెస్టుకు ఎంపికయిన మోడల్‌స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ మహమ్మద్ రఫీ, స్కూల్ సిబ్బంది అభినందించారు. వచ్చే నెల ఫిబ్రవరి 10,11 తేదిల్లో వైజాగ్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి చెకుముకిలో పోటీల్లో మోడల్‌స్కూల్ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

గౌరవ వేతనం వద్దు కనీస వేతనం కావాలి

ఆళ్లగడ్డ, జనవరి 7, ప్రభాతవార్త: గౌరవ వేతనం మాకు వద్దని కనీస వేతనం మాకు కావాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు రాజ్యలక్ష్మి అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐటియు అంగన్‌వాడీ వర్కర్లు, అయాలు, సంఘ నాయకురాళ్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమపై ఎంత ఒత్తిడి తెచ్చినా, బెదిరింపులకు పాల్పడినా తమ న్యాయమైన డిమాండ్లు నేరవేరేవరకు ఎట్టి పరిస్థితుల్లో సమ్మె అపేప్రసక్తిలేదన్నారు. ఈకార్యక్రమంలో సుధామణి, శాంతమ్మ, పెద్దక్క, షబాన, గౌషియా, నాగలక్ష్మి, నరసమ్మలు పాల్గొన్నారు.

13వ రోజు కొనసాగిన పారిశుద్ధ్య కార్మికుల నిరసన

బేతంచెర్ల, జనవరి7, ప్రభాతవార్త: కనీస వేతనం పెంచాలని నగర పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరసన కార్యక్రమం 13వ రోజైన ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మిక నాయకులు రంగడు, పద్మావతి, సీఐటీయు నాయకులు వై.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం నెలకు రూ.26వేలు, జీవో 7 ప్రకారం స్కిల్డ్, సెమి స్కిల్డ్ వేతనాలు అర్హులైన కార్మికులకు ఇస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిని కార్మికులందరికి వర్తింపజేయాలని లేనియెడల సమ్మె ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మికులకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు వన్నూరు బాషా సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామసుబ్బయ్య, మద్దయ్య, రామాంజనేయులు, సుధాకర్, పద్మా, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిగడ్డి, కరివేపాకు తింటూ నిరసన తెలిపిన అంగన్‌వాడీ వర్కర్లు

బేతంచెర్ల, జనవరి7, ప్రభాతవార్త: 27రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో పచ్చిగడ్డి, కరివేపాకు తింటూ అంగన్‌వాడీ వర్కర్లు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేపడితే ఎస్మా చట్టాన్ని ఉపయోగించడం దారుణమన్నారు. కలెక్టర్లు ఏకంగా ఉద్యోగాల నుండి తొలగిస్తామని డెడ్‌లైన్లు విధించడం ప్రభుత్వం అంగన్‌వాడీ పట్ల వ్యవహరిస్తున్న తీరుకు నిదర్శనమని ఆమె అన్నారు. ఏది ఏమైనా తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చేంతవరకు సమ్మె కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాళ్లు ఎస్.నాగలక్ష్మి, గుల్జార్‌బీ, మల్లేశ్వరి, రమాదేవి, అనురాధ, అధిక సంఖ్యలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ పాల్గొన్నారు.

చంద్రబాబు బహిరంగ సభను విజయవంతం చేద్దాం

- మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి

ఆళ్లగడ్డ, జనవరి 7, ప్రభాతవార్త: ఈనెల 9న సాయంత్రం నాలుగు గంటలకు తెలుగుదేశం పిలుస్తోందిరా అనే నినాదంతో ఆళ్లగడ్డలో నిర్వహిస్తున్న చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను నంద్యాల పార్లమెంటు పరిధిలోని ప్రజలందరు విజయవంతం చేయాలని మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని ఎవి కళ్యాణమండపం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సుమారు లక్ష మంది జనసమీకరణలో భారీ బహిరంగ సభలో ఆళ్లగడ్డలో జరుగుతుందన్నారు. బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలోని సూపర్6 పథకాలతో ప్రజలకు భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాల నుండి కక్షసాధింపుతో, దృష్టపాలనతో వ్యవస్థలను సర్వనాశనం చేశారన్నారు. ప్రజా వేదిక కూల్చివేత నుండి చంద్రబాబు అక్రమ అరెస్టువరకు కక్షసాధింపు పాలన అని ప్రజలకు స్పష్టం అయిందన్నారు. వైసీపీ టిక్కెట్ల వ్యవహారంలో క్రీడలను పోలినట్లు చేస్తుందన్నారు. వైసీపీ వైఫల్యాలతో అంగన్‌వాడీలకు ఎస్మా చట్టాన్ని తీసుకురావడం హేయమైన చర్య అన్నారు. టిడిపి జనసేన అలయన్స్‌తో రాష్ట్రంలో 150 సీట్లతో విజయం సాధిస్తామని ఈసభ ద్వారా నిరూపన అవుతుందని ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పార్టీలో బ్రసిలకు పెద్దపీట - పట్టణ ఉపాధ్యాక్షులు

: నాపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ఎంఎల్‌ఏ శిల్పాకు రుణపడి ఉంటా

: 16వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరి సహకారంతోనే రాజకీయంగా ముందుకు

ఆత్మకూరు జనవరి7, ప్రభాతవార్త: వైసిపి పార్టీలో నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు సమన్వయం చేస్తూ అత్యధికంగా బిసిలకు పెద్దపీట వేయడం ఆంధ్రప్రదేశ్ ఎథిక్స్ కమిటి చైర్మన్ శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డితోనే సాధ్యమవుతుందని పట్టణ ఉపాధ్యాక్షులు వరకవి నాగరాజు అన్నారు. నూతనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారికంగా పార్టీ ఆదిష్టానం నుంచి కమిటి ఎన్నిక చేయడంలో హర్శించదగ విషయమని తెలిపారు. ముఖ్యంగా పట్టణ ఉపాధ్యాక్షులుగా అవకాశం కల్పించిన వైసిపి పార్టీ పెద్దలకు రుణపడి ఉంటానని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భూవనేశ్వరరెడ్డిలకు నియోజకవర్గం యువ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డిలకు నన్ను అన్ని విదాలుగా ఆదరించి రాజకీయంగా ముందుకు తీసుకెళ్తూన్న 16వ వార్డు కౌన్సిలర్ విజయ్‌చౌదరి సహకారం మరవలేనిదన్నారు. రాబోయో ఎన్నికల్లో ఎంఎల్‌ఏ శిల్పా చక్రపాణిరెడ్డి ఆశీస్సులతో పార్టీకి అన్ని విదాలుగా కృషి చేస్తానని వివరించారు. పార్టీ జెండా మోసిన నాయకులకు ఎప్పుడు వైసిపి పార్టీ అండగా ఉంటుందనే విషయాని నిజం చేశారని చెప్పవచ్చు. నాపై నమ్మకం ఉంచి ఉపాధ్యాక్ష పదవి కట్టబెట్టడంతో నమ్మకంను వమ్ము చేయకుండా పార్టీ కోసం పనిచేస్తానన్ని వివరించారు.

నేత్రదానం చేసిన సుబ్బారావు

బేతంచెర్ల, జనవరి7, ప్రభాతవార్త: మండల పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన ఎస్.సుబ్బారావు(80)నేత్రాలను కుటుంబ సభ్యులు ఆదివారం దానం చేశారు. అనారోగ్యంతో సుబ్బారావు మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి కంటి చూపు ఇవ్వవచ్చునని ముందుకురావడంతో కర్నూలు రెడ్‌క్రాస్ ఐ బ్యాంకు టెక్నిషియన్లు నాగన్న నేత్రాలను సేకరించడం జరిగింది. భార్య పుష్పలత, కుటుంబ సభ్యులు నేత్రదానానికి ముందుకు రావడం పట్ల లైఫ్ యువనేత్ర సభ్యులు విజయ్, రంగారెడ్డి, హరికృష్ణలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె, జనవరి7, ప్రభాతవార్త: రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం తన స్వగృహం నందు ఆవిష్కరించడం జరిగింది. ఉపాధ్యాయులు సమాజ మార్పు కోసం మంచి పౌరులుగా తయారు చేయడంలో కీలకపాత్ర ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. సంఘాల ద్వారా సమస్యల తోపాటు సమాజంలో వస్తున్న మార్పులను చర్చించి భావితరాలకు పౌరులైన విద్యార్థులకు అందించడానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. ఆయనతోపాటు వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, యూటీఎఫ్ అధ్యక్షులు సత్యప్రకాష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న జగనన్న

చాగలమర్రి, జనవరి7, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతలకు రూ.3వేలు పెన్షన్ అమలుపరిచి మాట నిలబెట్టుకున్నారని జిల్లా సచివాలయాల కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్, ఆ పార్టీ మండల కనీ వ్నర్ కుమార్‌రెడ్డిలు తెలిపారు. ఆదివారం స్థానిక మహబూబ్ వలి కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న ప్రజలకు ఇచ్చిన ప్రతిమాట అవ్వతాతలకు, వితంతువులకు పెన్షన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచారని ప్రశంసించారు. వైఎస్సార్ పెన్షన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచడంతో ఈ పెన్షన్‌ను రాష్ట్ర జలవనరులశాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిల చేతుల మీదుగా పంపిణీ చేపడుతున్నామన్నారు. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చిన ముఖ్యమంత్రి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్నరన్నారు. ఎన్ని రాజకీయ పార్టీలు ఎంత మంది నాయకులు ఏకమై వచ్చినా వచ్చే శాసనసభ ఎన్నికల్లో దేవుని దయతో ప్రజల ఆశీస్సులతో విజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి లైఫ్‌టైమ్ అచ్యూవ్‌మెంటు అవార్డు

నంద్యాల విద్య, జనవరి 7, ప్రభాతవార్త: నంద్యాలకు చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్యులు డా.చిత్తలూరు మధుసూధన్‌రావుకు జాతీయస్థాయి జీవనసాఫల్య పురస్కారమైన లైఫ్‌టైమ్ అచ్యువ్‌మెంట్ పురష్కారం లభించింది. ఆదివారం బెంగుళూరులో దేశం నలుమూలల నుండి వచ్చిన 3 వేల మంది ఈఎన్‌టి వైద్యుల సమక్షంలో జాతీయ వైద్యుల సదస్సు 75వ వారి క్షోత్సవాన్ని నిర్వహించారు. ఈసదస్సులో మధుసూధన్‌రావుకు అవార్డు, పురస్కార ప్రశంస, బంగారు పతకం ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. దేశంలోని ఈఎన్‌టి వైద్య సంఘం అధ్యక్షులు డా.శంకర్, మెడికేరి కార్యదర్శి డా.కౌసిల్‌సేత్, బెంగుళూరు జయదేవ్ హార్టు ఇన్స్టిట్యూషన్ డైరెక్టరు డా.మంజునాథ్, డా.విజయేంద్ర, డా.సునీల్ నారాయణలు ఈపురస్కారాన్ని అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా పలు వైద్యసేవలతో పాటు సామాజిక సేవా కార్య క్రమాలను గుర్తించి ఈఅవార్డుకు ఎంపిక చేశామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈఅవార్డు అందుకోవడం మొట్టమొదటి వ్యక్తికావడం విశేషం. అవార్డు లభించడంతో డా.మధుసూధన్‌రావును ఐఎంఏ అధ్యక్షుల ఫోరం చైర్మన్ డా.జి.రవికృష్ణ, డా.జయచంద్ర, డా.ఫణిదర్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా.జి. రామకృష్ణారెడ్డి, డాక్టర్లు సహదేవుడు, మధుసూధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, అనిల్‌కుమార్, చంద్రశేఖర్, ఫనిల్ తదితరులు

పరమాన్‌దొడ్డి తాండలో కార్డన్ సర్చ్

- 15లీ.నాటుసారా స్వాధీనం -ముగ్గురిపై కేసు నమోదు

పరమాన్‌దొడ్డి(మంత్రాలయం), జనవరి 7, ప్రభాతవార్త: మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండలో మాధవరం పోలీసులు ఆదివారం కార్డన్ సర్చ్ నిర్వహించారు. మాధవరం ఎస్ఐ కిరణ్‌బాబు, స్పెషల్ పార్టీ సుమారు 20మంది సిబ్బందితో గ్రామంలోని ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించారు. ప్రతిఇంటిని క్షణ్ణంగా పరిశీలించారు. నాటుసారా, కర్ణాటక మద్యం, గంజాయి తదితర అసాంఘిక కార్యక్రమాలపై గ్రామంలో ఆరాతీశారు. ఈ కార్డన్ సర్చ్‌లో ముగ్గురి ఇండ్లలో నాటుసారా లభ్యమైనట్లు ఎస్ఐ తెలిపారు. ఓంకారప్ప నాయక్, నాగరాజు నాయక్‌తో పాటు మరోవ్యక్తి ఇంటిలోనాటుసారా దొరికినట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క వ్యక్తివద్ద నుండి 5లీ. చొప్పున మొత్తం 15లీ. నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. ఎవరైనా గ్రామాల్లో నాటుసారా తయారు చేసినా, విక్రయించినా, కొనుగోలుచేసినా, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా సహించేది లేదని ఎస్ఐ హెచ్చరించారు. వీరివె

పెండింగ్ వేతనాలు సకాలంలో చెల్లించాలి

మాలపల్లి(మంత్రాలయం), జనవరి 7,ప్రభాతవార్త: మంత్రాలయం మండలంలోని పెండింగ్ ఉపాధి వేతనాలను కూలీలకు సకాలంలో చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మాలపల్లి గ్రామంలోఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలంటూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు మూడు నెలలనుండి ఉపాధికూలీలకు వేతనాలు రావడం లేదన్నారు. కాబట్టి కూలీల వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు. ఉపాధి నిధులను ఇతర శాఖలకు కేటాయించరాదన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 చెల్లించాలన్నారు. గ్రామాల్లో అందరికి ఉపాధి పనులు కల్పించి వలసలు నివారించాలన్నారు. మృతిచెందిన ఉపాధి కూలీలకు రూ.10 లక్షలు పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల అధ్యక్షులు లక్ష్మణ్ణనాయక్, శాంతప్ప, ఈరన్న, రూపలప్ప, దస్తగిరి బాష, మహమ్మద్ హనీఫ్, మాబుసేన్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలి

ఆదోని రూరల్, జనవరి 7,ప్రభాతవార్త : విద్యార్థులు క్రీడలతో పాటు చదువులో కూడా రాణించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్టీసి కాలనీ మరియు మహాత్మ గాంధీ నగర్ విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. పోటాపోటీగా ఆడిన క్రీడాకారులు చివరికి ఆర్టీసి కాలనీ విద్యార్థులు ఈ కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచారు. గెలిచిన విజేతలకు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంచుకుని క్రీడల్లో, చదువులో రాణించాలన్నారు. అలాగే పోరాటాల్లో భాగస్వాములై దేశ నిర్మాతలుగా ఎదగడానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దినేష్, శశిధర్, రాజు, భరత్, గణేష్, పవన్, నాగరాజు, శివ, గౌతం తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా వ్యాధితో విధ్యార్థిని మృతి

పెద్దకడబూరు, జనవరి 7,ప్రభాతవార్త: మండలకేంద్రమైన పెద్దకడబూరుకు చెందిన కురువ వీరేష్, పార్వతిల కుమార్తె అయిన లలిత(10) తలసేమియా వ్యాధితో చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందింది. చిన్నారి పెద్దకడబూరులోని శ్రీ బాలవికాస యుపిస్కూల్‌లో 4వ తరగతి చదువుతోంది. లలిత గత కొంతకాలంగా తలసేమియా వ్యాధితో బాధపడుతుండడం వలన ప్రతినెల చికిత్స నిమిత్తం కర్నూలుకు తీసుకెళుతుండేవారు. ఎప్పటిమాదిరిగానే ఆదివారం కర్నూలుకు తీసుకెళ్ళి చికిత్స చేస్తుండగా కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా అదుకోవాలని గ్రామస్తులు కోరతున్నారు.

వార్డులో సమస్యల పరిష్కారానికై సమావేశం

నందికొట్కూరు, జనవరి 7,ప్రభాతవార్త: పట్టణంలోని మూడవ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కారించేందుకు కౌన్సిలర్ అల్లూరి క్రిష్ణ వార్డు వాలెంటీర్స్‌తో పాటు గృహాసారధులతో సమావేశం నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ సమావేశంలో కౌన్సిలర్ మాట్లాడుతు ప్రతి ఇంటికి వెళ్ళి సమస్యలు తెలుసుకోవడం, వీలైనంత వరకు సమస్యలు పరిష్కారించేందుకు అధికారులతో చర్చించడం జరుగుతుందని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రాని వారికి కూడ అందేలా చూడాల్సిన అవసరం ఉందని, కావున వాలెంటీర్లు తమ పరిధిలోని సమస్యలు తెలుసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మురుజావలి, వాలెంటీర్లు వలి, మధు, ఆంజనేయులు, గోకారి, సుభాషిని, జ్యోతి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

నందికొట్కూరు, జనవరి 7,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీచక్ర సహిత వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో వాసవి మహిళా అధ్యక్షురాలు ఈపూరు నాగకుమారి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంభరాలు శోభనీయకముగా నిర్వహించారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో భోగి మంటలు, బాలబాలికలకు రేగి పండ్లతో వేడుకలు చేశారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు, భోగిమంటలు, కోలాటాలు, ఆట పాటలతో ఉత్సాహంగా జరిపారు. పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దిండుకుర్తి నాగేశ్వర్‌రావు బహుమతులను అందజేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

దేవనకొండ, జనవరి 7,ప్రభాతవార్త : ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ భూపాలుడు అన్నారు. ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గ్రామాల్లో ఘర్షణలు, గొడవలకు దూరంగా ఉండి ప్రశాంతమైన జీవనం గడపాలన్నారు. ముఖ్యంగా పేకాట, గుట్కా, మట్కా వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేల గొడవలకు దూరంగా ఉండాలని సూచించారు. అలాకాకుండ ఎవరైనా గొడవలు సృష్టిస్తే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

మా ఇంటి దేవుడు సిఎం జగన్

హొళగుంద, జనవరి 7, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా ఇంటి దేవుడు అని అవ్వతాలు, ఫించన్‌దారులు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలో సిఎం జగన్ పెంచిన రూ.3వేల పెన్షన్‌ను పంపిణీ చేశారు. ఉదయం 6గంటలకు వాలంటీర్లు బండేలి భూషణం, వసంతకుమార్, అనసూయ, శృతిలు ఇంటి దగ్గరికి వెళ్లి అవ్వ, తాతలకు రూ.3వేలు పెన్షన్ ఇవ్వడం జరిగింది. సిఎం జగన్ రూ.3వేలు పెన్షన్ ప్రకటించడంతో మేము మీ ఇంటి దగ్గరికి వచ్చి మీ చిరునవ్వులు చూడాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు పించన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవ్వ, తాతలు మాట్లాడుతూ రూ.3వేలు పెన్షన్ చేసిన సిఎం జగన్ 2024లోను సిఎంగా ఉండాలని ఆ భగవంతుడుని కోరుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కురువ తిక్కన్న, కె రంగస్వామి, మల్లికార్జునరెడ్డి, సాకలి శంకర్, మోదిన్ భాష పాల్గొన్నారు.

ఎస్మా చట్టం ఉపయోగించి బెదిరింపులకు పాల్పడుతున్న ప్రభుత్వం

– సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ

ఆలూరు, జనవరి 7,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అహంకారధోరణితో ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తూ బెదిరింపులకు పాల్పడుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. ఆదివారం ఆలూరులో అంబేద్కర్‌సర్కిల్‌లో ఎస్మా జీఓ 2 పత్రాలను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పిఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ కార్మిక సంఘాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని శాంతియుతంగా సమ్మెలు, నిరసనలు, ధర్నాలు చేస్తుండగా ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడుతూ ఎస్మా చట్టాన్ని ఉపయోగిస్తూ జిఓ 2ని తీసుకురావడం ప్రభుత్వ అవివేకమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. లేనియడల ప్రభుత్వానికి భవిష్యత్తు లేకుండ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కెపి నారాయణస్వామి, షాకీర్, కృష్ణ, ఏఐటియుసి నాయకులు శివ, సిపిఎం, రైతుసంఘం నాయకులు ఈరన్న, ఆటో యూనియన్ నాయకులు తిమ్మప్ప, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు జయశ్రీ, హోతూరప్ప, మైన తదితరులు పాల్గొన్నారు.

ఆస్పరిలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

ఆస్పరి, జనవరి 7,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన ఆస్పరిలో ఆదివారం తెదేపా ఆధ్వర్యంలో బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందించే పథకాల గురించి తెలియపరిచి, రిజిస్ట్రేషన్ నమోదు చేసి కరపత్రాలను ప్రజలకు అందచేయడం జరిగిందన్నారు. రాబోయే 2024ఎన్నికలలో టిడిపి పార్టీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని యువతకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు పూజారి మహేష్, శేఖర్, లోకేష్, జనసేన నాయకులు సంజీవ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అందరు కలిసికట్టుగా ఉండండి

హొళగుంద, జనవరి 7,ప్రభాతవార్త : గ్రామాల్లో అందరు కలిసికట్టుగా ఉండాలని బళ్లారి డిప్యూటీ మాజీ మేయర్ మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతిఒక్కరు భేదాలు లేకుండ కలిసికట్టుగా ఉండాలన్నారు. గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం చింతకాయ మల్లికార్జున కూతురు నిశ్చితార్థానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శశికళ కృష్ణమోహన్‌లను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, దర్గప్ప, ఆటో రాము, వీరేష్, శంకరప్ప, హనుమంతు, నాగరాజు, బీరప్ప, పెద్దహ్యాట మల్లయ్య, రవి, మహేష్, గర్జప్ప, ఎస్‌కె గిరి, భీమా, సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు, మాదాసి-మాదారి కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్మా జీవోలను తగులబెడుతున్న అంగన్వాడీలు

నందికొట్కూరు, జనవరి 7,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను అత్యవసర సర్వీసుల నిర్వహారణను (ఎస్మా) పరిధిలోకి శనివారం ఉత్వర్వులను జారీ చేసింది. దీనిపై అంగన్వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి పటేల్ కూడలీలో ఎస్మా జీవోలను తగులబెట్టారు. అనంతరం సిఐటియు నాయకులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు మాట్లాడుతు 15 రోజుల ముందుకుగా సమ్మె ప్రకటించడం జరిగిందని, ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడంతో సమ్మె చేపట్టడం జరిగిందని, 27 రోజులుగా పోరాటం చేస్తున్నామని, ప్రభుత్వం బెదిరింపు ధోరణి వ్యవహరిస్తూ ఎస్మా పరిధిలోకి ఉందని భయపెట్టేందుకు కుట్రలు చేస్తున్నదని మా సమ్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె ఆపేదిలేదని వారు తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, గోపాలక్రిష్ణ, అంగన్వాడ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.మధార్‌బీ, రాజేశ్వరీ, శ్యామల, యశోదమ్మ, రంగనాయకమ్మ, ఉమాబేబి, అహ్మద్‌బీ, అనురాధ, హెల్పర్స్ పాల్గొన్నారు.

నూతన చట్టాలు తేవడం సిగ్గుచేటు

–సిఐటియు నాయకులు జయరాజు

మంత్రాలయం, జనవరి 7,ప్రభాతవార్త: తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడి కార్యకర్తలు వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తుంటే ఈఆందోళనలు అణగద్రొక్కేందుకు ప్రభుత్వం నూతన చటాలను తీవడం సిగ్గుచేటని సిఐటియు మండల అధ్యక్షులు జయరాజు అన్నారు. ఆదివారం అంగన్‌వాడిలు చేస్తున్న నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా ఉద్యమం ఆగదని తెలిపారు. కనీస వేతనం రూ.26,000, గ్రాట్యుటీ అమలు, అంగన్‌వాడిలపై రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడిలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. కాబట్టి ఇప్పటికైనా మా అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు విశాలాక్షి, ఉపాధ్యక్షులు బీ మేటిశ్వరి, జానకి, రత్నమ్మ, హంసీర, లావణ్య, కృపమ్మ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఎస్మాచట్టం ప్రయోగించిన భయపడేప్రశక్తిలేదు

పగిడ్యాల, జనవరి 7,ప్రభాతవార్త : న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనీ నిరవదికసమ్మె చేస్తుంటే పరిష్కరించకుండా ఎస్మాచట్టం ప్రయోగిస్తామనీ భయపించడం అప్రజాస్వామికమనీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కరెడ్డి, అంగన్వాడి వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ నాయకురాల్లు అనురాధ, నాగమణి, ప్రభావతమ్మ అన్నారు. ఆదివారం తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాడువరకు ర్యాలీగా వెళ్లిన అంగన్వాడిలు ఎస్మాచట్టం కాపీలను దగ్ధం చేశారు. సాసిదాబేగం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాస్కరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామనీ చెప్పిన పరిష్కరించకపోగాన్యాయమైన డిమాండ్స్ అమలు చేయాలనీ నిరవదికసమ్మె చేస్తున్నవారిపై ఎస్మాచట్టం ప్రయోగిస్తామనీ హెచ్చరించడం సిఎం దోరణికి అద్దం పడుతుందనీ, ఇప్పటికైనా అంగన్వాడిల సమస్యలను పరిష్కరించాలనీ భాస్కరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడిలు హెల్పర్స్ పాల్గొన్నారు.

వైసిపి ఎంపిటిసి అంజినయ్య మృతి

పెద్దకడబూరు, జనవరి 7,ప్రభాతవార్త: మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన వైసిపి ఎంపిటిసి అంజినయ్య(62) అనారోగ్యంతో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు గత వార రోజులుగా అంజినయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతునాడని మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. ఎంపిటిసి అంజినయ్య మృతికి మండల వైసిపి నాయకులు రాంమోహన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలతో పాటు వివిధ గ్రామాల నాయకులు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

కవిత, రచయితల పోటీల్లో ఉపాధ్యాయుడు ఆవుల బసప్పకు సన్మానం

ఆదోనిలీగల్, జనవరి07, ప్రభాతవార్త; క్రిస్టమస్ సందర్భంగా గత యేడాది డిసెంబర్‌లో నిర్వహించిన పద్య, కవితల పోటీల్లో (రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో) కర్నూలు జిల్లా ఆదోని ఉపాధ్యాయుడు ఆవుల బసప్పకు 3వ బహుమతి లభించినట్లు హైదరా కతోలిక పక్ష పత్రిక (భారతమిత్రం) నిర్వాహకులు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన ఈ పద్య, కవితల పోటీల్లో విజయం సాధించిన ఆవుల బసప్పకు ఆదివారం ఆదోనిలోని మండిగిరి బాలయేసు చర్చిలో విచారణ గురువు కోలా విజయరాజు ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆవుల బసప్పకు నగదుతో పాటు ధ్రువపత్రాన్ని అందజేశారు. అనంతరం ఉపాధ్యాయుడు ఆవుల బసప్ప మాట్లాడుతూ దేవుడిచ్చిన జ్ఞానంతోనే తాను తృతీయ బహుమతిని సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవునికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అంబేద్కర్ గురుకులంలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్సుకు జీతాలురాక ఇక్కట్లు

పగిడ్యాల, జనవరి 7,ప్రభాతవార్త : కర్నూలు ఉమ్మడి జిల్లాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల, బాలుర పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీగార్డ్సుకు జీతాలు సకాలంలో రానందున ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలబాలికల గురుకుల పాఠశాలలు 14 ఉన్నాయి. అందులో పనిచేస్తున్నసెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్లకు సకాలంలో జీతాలురానందున ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు రేయిపగలనకా రక్షణకవచంగా పనిచేస్తున్నా సెక్యూరిటీ గార్డ్సుకు, సూఫర్‌వైజర్లకు జీతాలు సకాలంలో మంజూరు చేయకపోవడం శోచనీయం. తాడేపల్లి సేవా సుప్రీం సెక్యూరిటీ సర్వీస్ సంస్థ పరిధిలో సెక్యూరిటీ గార్డ్సు, సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. అయితే పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల బాలికల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీగార్డ్సు, సూపర్‌వైజర్‌కు మాత్రం 6నెలలుగా జీతాలు రాక ఇబ్బందులతో సతమతమైపోతున్నారు. చాలిచాలనిజీతాలు దీనికితోడు నెలనెల రాకపోవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితితులను ఎవ్వరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందిపడుతున్నారు. సంక్రాతి పండుగ కొద్దిరోజుల సమయంలో వస్తున్న నేపథ్యంలో జీతాలు మంజూరు కాకపోతే మా కుటుంబాల పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచించి మానవదృక్పథంతో ఆలోచించి పెండింగ్‌లో ఉన్న జీతాలు సెక్యూరిటీగార్డ్సుకు మంజూరు చేయవలసిన అవరసరం ఎంతైనావుంది.

వైఎస్సార్సీపీ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా అవతారం

కౌతాళంరూరల్, జనవరి07, ప్రభాతవార్త; కర్నూలులో వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ మీటింగ్ ఆదివారం నిర్వహించారు. ఇందులో కౌతాళం మండలానికి చెందిన మాజీ సర్పంచ్ అవతారంను మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి సహకారంతో వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేశారు. అలాగే వైఎస్సార్సీపీ మండల ప్రధాన కార్యదర్శిగా కూడా గత కొద్ది రోజుల క్రితం ఎంపిక చేశారు. నిరంతరం దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతూ నిరంతరం కౌతాళం మండలంలో అంబేడ్కర్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ దళితులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎంపికైన అవతారంను ఎస్సీ సెల్ కార్యకర్తలు అభినందించారు.

ఎస్మా చట్టం జీవో కాపీలను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు

– 27వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల సమ్మె

ఆదోనిలీగల్, జనవరి07, ప్రభాతవార్త; గత 27 రోజుల నుంచి అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అంగన్‌వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వరలక్ష్మి, సరోజ, జానకి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారానికి 27వ రోజుకు చేరుకుంది. ఈ మేరు ప్రభుత్వం జారీ చేసిన ఎస్మా చట్టం జీవో కాపీలను పొట్టి శ్రీరాములువిగ్రహం వద్ద వారు అంగన్‌వాడీలు దగ్ధం చేశరు. ఈ సందర్భంగా ఆర్‌సీసీ అధ్యక్షులు ఎ.శ్రీకాంత్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, పీఎస్ గోపాల్, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష్, విజయ్ వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ అంగన్‌వాడీలకు వేతనాలు పెంచకుండా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం తగదన్నారు. నిత్యవసర ధరలు ఆకాశానికి పెరిగిన సందర్భంలో అంగన్‌వాడీలకు కనీస వేతనాలు చెల్లించాలని, అలాగే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు రూ.5 లక్షలు గ్రాట్యుటీని అమలు చేయాలని, అంగన్‌వాడీలు సర్వీసులో ఉండి చనిపోయే కారుణ్య నియామకాల ప్రకారం వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురి చేసే అనేక రకాలైన యాప్‌లను తగ్గించాలని, సర్వీసులో ఉండి అంగన్‌వాడీలు చనిపోతే కనీసం మట్టి ఖర్చులకు కూడా ఇవ్వడంలేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అంగన్‌వాడీలకు అమలు చేయడంలేదన్నారు. అలాగే దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సెంటర్ అద్దెలు, డీఏ బిల్లులు ఇతర బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీచేసిన అల్టిమేటం ప్రతులను వారు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న, సీఐటీయూ నాయకులు మహానందరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, లక్ష్మన్న, రామాంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు వీరేష , విజయ్, కాంగ్రెస్ నాయకులు లోకేష్, అంగన్‌వాడీ నాయకురాళ్లు రేణుక, పద్మ, మీనాకుమారి, సోమక్క, సరోజ, గీత, వీరమ్మ, రిజ్వానా, శారద, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలోని రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఆదోనిలీగల్, జనవరి07, ప్రభాతవార్త; ఆస్పత్రిలోని రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆర్‌సీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ పారిశ్రామికవేత్త ఎ.సి.శ్రీకాంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఆస్పత్రిలో రోగులకు తగిన మౌలిక సదుపాయాలు లేవని, తాగునీరు, భోజనశాల వసతి లేకపోవడాన్ని ఆయన ఖండించారు. అయితే అక్కడి రోగులు రాత్రివేళ దోమలబెడద, పందికొక్కులు మంచాలపై వీరంగం సృష్టిస్తున్నాయని వారి బాధను వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆపరేషన్ థియేటర నిర్మాణ పనులు నిలిచిపోయామని, ఆరు మాసాలుగా ఆపరేషన్‌లు జరగడంలేదని, సామాన్య ప్రజలు కర్నూలు వెళ్లడానికి ఇబ్బంది పడతారన్నారు. ఈ విషయంలో ఆస్పత్రి సేఫ్టీ కమిటీ నిమ్మకునీరెత్తినట్లు ఉందన్నారు. వెంటనే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోగులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీసీ సభ్యులు మంజునాథ్, షేక్షావలి, జగదీష్, షేక్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న దాట్ల కృష్ణంరాజు

కౌతాళంరూరల్, జనవరి07, ప్రభాతవార్త; కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కురుగోడులో ఉరుసు మహోత్సవ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు దాట్ల కృష్ణంరాజు, యువ నాయకులు గురు రాఘవేంద్రరెడ్డి ఆదివారం పాల్గొన్నారు. కురుగోడులో వెలిసిన శ్రీశ్రీశ్రీ సయ్యద్‌సాహెబ్ పీర్ చీస్తీ వారి రెండవ ఉరుసు మహోత్సవానికి వారు హాజరయ్యారు. వారికి దర్గా నిర్వాహకులు సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం దర్

తెలుగు బాష కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన జి ఆర్ కె శర్మ

కర్నూలు విద్య, జనవరి 7, ప్రభాతవార్తః దేశం కోసం కావ్యం గందూరి దత్తాత్రేయ శర్మ గారిచే అవిష్కరించబడింది. దీనిని సుబ్బరాయుడు రచించగా జే ఆర్ కే శర్మ ఈ యొక్క కావ్యాన్ని రెండసారి ముద్రించి భరత మాత గుడిలో కొందరు సాహిత్య అభిమానుల మధ్య అవిష్కరింపచేసి తెలుగుబాష గొప్పదనాన్ని మరోకసారి నిరూపించారు. కచుడు దేవయాని కథను ఆధారంగా చేసుకొని ఈదేశం కోసం కావ్యాన్ని రచించారు. దానిని నందూరు దత్తాత్రేయ శర్మ చాల చక్కగా తకు 2వ వ్యవధిలో వివరించారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పెద్దలు మం త్రి రెడ్డి సాయి రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర్‌రెడ్డి, గోరంట్ల రమణ, టిసి మద్దిలేటి, కవులు లక్ష్మయ్య, పార్వతమ్మ, ఎలమర్తి రమణయ్య, చంద్రమౌళిని, సుబ్బలక్ష్మీ, సందడి మహేష్, భరతమాత గుడి భక్తులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి సిఎం జగన్‌తోనే సాధ్యం

–ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి

వి.తిమ్మాపురంమంత్రాలయం,జనవరి 7,ప్రభాతవార్త: ఏపి రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమవుతుందని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వి.తిమ్మాపురం గ్రామంలో వైసిపి యుజన నాయకులు ప్రదీప్‌రెడ్డితో కలిసి పర్యటించారు.ముందుగా గ్రామానికి చెందిన వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తమ అభిమాన నాయకులకు బైక్‌ర్యాలీ నిర్వహించి,బాణసంచా కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు.అనతరం గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బిర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ టిడిపి నాయకులు చెప్పే అబద్దపు మాటలు గ్రామ ప్రజలు నమ్మవద్దని తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికి సిఎం జగన్ సంక్షేమ పథకాలను అమలు చేశాడన్నారు.కావున రాబోయే ఎన్నికల్లో సిఎంగా జగన్‌ను,ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు భీ ంరెడ్డి,ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ వీరారెడ్డి,సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,నాయకులు దశరథరెడ్డి,ఎంపిటిసి చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు ఎత్తివేత హామీని విస్మరించిన వైసీపీ నేతలు '

– నాపరాళ్ల పరిశ్రమ సంక్షోభంతో రోడ్డునపడ్డ యాజమాన్యం

– బెలుంలో పర్యటించిన మాజీ ఎమ్మెలే య బీసీ

కొలిమిగుండ్ల, జనవరి 7,ప్రభాతవార్త : ఎన్నికల ముందు కొలిమిగుండ్ల మండలంలోని నాపరాళ్ల రాయల్టీ చెక్‌పోస్టు ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన వైసీపీ నేతలు ఎన్నికల అనంతరం ఆ హామీని విస్మరించారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని బెలుం గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ బంగి

హుస్సేనయ్య, రఘురామిరెడ్డిల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత బనగానపల్లె నియోజకవర్గంలో కీలకమైన నాపరాళ్ల పరిశ్రమ పై వివిధ రకాల పన్నులను ఇష్టానుసారంగా పెంచడంతో పరిశ్రమ యాజమాన్యం,కార్మికులు రోడ్డునపడే పరిస్థితి నెలకొందని బీసీ జనార్ధన్‌రెడ్డి విమర్శించారు.గతంలో నాపరాయి రాయల్టీ,డెడ్‌రెంట్,లీజు మొత్తం,సెక్యూరిటీ డిపాజిట్ తదితర పన్నులు ఐదింతలు పెంచారని విమర్శించారు.నాపరాళ్ల పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడంతో కార్మికులు దిక్కుతోచని స్థితిలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం బెలుం గ్రామంలో కనీసం పారిశుద్ధ్య నిర్మూనల కూడా చేపట్టలేకపోయిందని విమర్శించారు.వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని ప్రజలను అభ్యర్థించారు. టీడీపీ ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మహిళలకు వివరించారు.ప్రధానంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజలను ఆదుకోవడంలో అన్ని రకాలుగా విఫలమైన వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, అహమ్మద్, బెలుంశింగవరం కట్టుబడి రాంమోహన్, జనసేన నాయకులు భాస్కర్, పృథ్వీ, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అంక్షితలు వితరణ ఇంటింటికి

నంద్యాల విద్య, జనవరి 7, ప్రభాతవార్తః

అయోధ్యరాముని అంక్షితలు అయోధ్య శ్రీరామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్వర్యంలో పంపిణి చేపట్టడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు లక్కిరెడ్డి అమరసింహారెడ్డి మాతృశక్తి సంయోజన జంపాల పార్వతమ్మ, ప్రాంత కోశాధికారి సందడి మహేష్, కర్నూలు నగర కార్యదర్శి ఈపూరి నాగరాజు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సాగరం నాగరాజు, గౌరవ అధ్యక్షులు అల్లంపల్లి భాస్కర్, జానకి, బసప్ప నందికోలా సేవా కళ్యాణమండపం అధ్యక్షులు గౌడ్ రేవప్ప, తిప్పయ్య, ప్రధాన కార్యదర్శి అలంపాల్లి నరసప్ప, కోశాధికారి ఆర్ మల్లిఖార్జున గౌరవ సలహాదారులు అండే నాగయ్య అంబిలి అమర్నాథ్, బర్చి మోహన్, జి గోపినాథ్, వీర శైవ కార్యకర్తలు అయోధ్యరాముని అంక్షితలు ఇంటింటికి పంపిణి చేపడుతున్నారు.

నేడు పగిడ్యాలలో వికసత్ భారత్ సంకల్పయాత్రం కార్యక్రమం

: పిఎం నరేంద్రమోడి సింగిల్‌విండో సిఈఓతో ముఖాముఖ

–పర్యవేక్షించిన కేంద్ర డివ్యూటీ సెక్రెటరీ లలిత్ కుమార్

పగిడ్యాల, జనవరి 7,ప్రభాతవార్త : పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో సోమవారం ఉదయం నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కేంద్ర డివ్యూటీ సెక్రెటరీ లలిత్‌కుమార్ ఏపిమోడల్‌స్కూల్‌లో అధికారులతోసమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించారు. భారతదేశంలోని ఉత్తరప్రదేశ్, మిజోరం,పంజాబ్, బీహార్ రాష్ట్రాలతోపాటు ఆ ంధ్రప్రదేశ్‌లోని నంద్యాలజిల్లా జిల్లా పగిడ్యాల మండలంలోని ఏర్పాటు చేసిన ఎల్ఈడి స్క్రీన్‌పై ప్రధానమంత్రి నరేంద్రమోడి పగిడ్యాల ప్రాథమిక వ్యవసాయ పరపతిసంఘం ఛీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఖాజామోహిద్దిన్‌తో ముఖాముఖమాట్లాడు తుండటంతో పాటు 15శాఖలఅభివృద్ధి గురించి లబ్ధిదారులకువివరించడంతోపాటు వారి అభిప్రాయాలు తెలియజస్తారు. కావున ఏర్పాట్లగురించి శనివారం జిల్లా సాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి సంబంధిత జిల్లా అధికారులతోపాటు మండలస్థాయి అధికారులతో సమీక్షించడం జరిగింది. అయినా కేంద్ర డివ్యూటీ సెక్రెటరీ లలిత్ కుమార్ అధికారులతో సమీక్షించడంతో పాటు కార్యాక్రమం ఏర్పాట్లను నిశితంగా పరిశీలించడంతోపాటు అధికారులకు తగిన సూచనలు చేశారు. అన్నిఏర్పాట్లు సిద్ధం చేసినట్లు డిసిఓ వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ కార్య క్రమంలో డిపిఓ మంజువాణి, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, మండల తహశీల్దార్ భారతి, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ పి.సుభాన్, ఎంఈఓ –మురళీమోహన్‌రెడ్డి, సిడిపిఓ కోటేశ్వరమ్మ, మాజీ జెడ్పీటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాల శేషన్న, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజన, జెడ్పీపాఠశాల హెచ్ఎం మధుసూధనరావు, ఎపిఓ మద్దిలేటి, ఎపిఎంశ్రీనివాసులు, రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి,హౌసింగ్ ఎఈ శ్రీనాథ్, అన్నిశాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉపేంద్రారెడ్డి, వెంకటేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో యువకుడు మృతి

నందవరం, జనవరి 7, ప్రభాతవార్తః విద్యుత్ షాక్‌తో ఓ యువకుడు మృతిచెందిన ఘటన మండల పరిధిలోని నది కైరవాడి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే నది కైరవాడి గ్రామానికి చెందిన కటిక షఫీ అనే యువకుడు తన ఇంటి దగ్గర కొళాయి విద్యుత్ మోటర్ అన్‌చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే స్పృహాకోల్పోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. షఫీని పరిశీలించిన డాక్టర్లు మృతిచెందినట్ల తెలిపారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి తిమ్మయ్య తెలిపారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి

– రెండు రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె,జనవరి7,ప్రభాతవార్త: రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుపక్షపాతి అని చెప్పేందుకు నూతనంగా ప్రభుత్వం చేపట్టిన రైతుభరోసా ఇతర కార్యక్రమాలే నిదర్శనమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని వెటర్నరీ ఆసుపత్రి ఆవరణంలో రూ.23.94లక్షలతో నిర్మించిన,రాంభూపాల్‌నగర్‌లో రూ.23.94 లక్షలతో నిర్మించిన 2,5 రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్న ఏకైక నియోజకవర్గం బనగానపల్లెనని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు.అభివృద్ధిని చూడలేకనే టీడీపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.సంక్షేమం,అభివృద్ధి పై ఎక్కడైనా చర్చకు సిద్ధమా అని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి సవాల్ విసిరారు.అడుగడుగునా బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి కనిపిస్తున్నా అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు.3వేల మంది పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని మేం యోచిస్తే నీవు అడ్డుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు.నీవా మైనార్టీ ప్రజల గురించి మాట్లాడుతున్నది అని ఆయన అన్నారు.కొలిమిగుండ్ల మండలంలో 8వేల ఎకరాలు రైతులకు భూపంపిణీ చేపడుతుంటే కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డది మీరా రైతుల గురించి మాట్లాడేదని ఆయన అన్నారు.ఇక మీరు బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమం గురించి అడిగే హక్కు కోల్పోయారని ఆయన అన్నారు.2024 ఎన్నికల్లో మారోమారు బనగానపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరడం తథ్యమని ఆయన అన్నారు.రాబోవు ఎన్నికల్లో అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసే తనను ప్రజలు శాసనసభ్యునిగా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్,వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,డాక్టర్ మహమ్మద్

హుస్సేన్,బనగానపల్లె పట్టణ మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఖైజ్,రియల్‌ఎస్టేట్ బాషా,జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్య క్షులు అంబటి రవికుమార్‌రెడ్డి,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ గరుడ దీవెనమ్మ,పట్టణ మేజర్‌గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లెల్ల శంకర్‌రెడ్డి,బండి బ్రహ్మనందరెడ్డి,యర్రగుడి సుబ్బారెడ్డి,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,16వ వార్డుమెంబర్ జి.టి.వెంకట్రామిరెడ్డి,జి.టి.శ్రీవేణి,రమేష్,బూత్ కమిటీ కన్వీనర్లు జిఎం నజీర్,సునార్ ఇక్బాల్,కిషోర్,గౌండా కంబగిరి,గౌండా మహబూబ్ బాషా,అబ్బాస్,మురుజా,మహేది,పంచాయతీరాజ్‌శాఖ ఏఈ మహేష్,గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రహదారి వెడల్పు కోసం భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కాటసాని

- రూ.4కోట్లతో రోడ్డు విస్తరణ,సెంట్రల్ లైటింగ్

- కళ్లేదుట అభివృద్ధి ఉన్నా..కనిపించడంలేదా

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె,జనవరి7,ప్రభాతవార్త: పట్టణ జనాభా రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో పట్టణంలోని కర్నూలు రహదారి విస్తరణ,సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకై రూ.4కోట్ల నిధులతో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ అన్ని రకాలుగా నియోజకవర్గ అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.అందులో భాగంగానే జీఎం టాకీస్ నుంచి యాగంటిపల్లె రహదారి వరకు విస్తరణ పనులు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే పెట్రోల్‌బంకు కూడలి నుండి కిలో మీటర్ మేర కర్నూలు రోడ్డును ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో విస్తరణ చేయడంతోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసేందుకు భూమిపూజ చేయడం జరిగిందని ఆయన అన్నారు.ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా మాజీ

ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడా అని అనడమేమిటని ఆయన అన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి పై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని చర్చకు రావాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బీసీ జనార్ధన్‌రెడ్డికి సవాల్ విసిరారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో కనివిని ఎరుగని రీతిలో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,2024లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి,శాసనసభ్యునిగా తనను మరోసారి ఆశీర్వదిస్తే మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను కూడా పూర్తి చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.ముందుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఇంటి వద్ద నుండి పెట్రోల్‌బంకు వరకు వైసీపీ నాయకులు,కార్యకర్తలతో ర్యాలీగా పెట్రోల్‌బంకు కూడలి చేరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,జిల్లా వైసీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్,వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,బనగానపల్లె పట్టణ మాజీ ఉపసర్పంచ్ అబ్దుల్ ఖైజ్,రియల్‌ఎస్టేట్ బాషా,జిల్లా వైసీపీ యువజన విభాగం ఉపాధ్య క్షులు అంబటి రవికుమార్‌రెడ్డి,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,బనగానపల్లె వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ గరుడ దీవెనమ్మ,పట్టణ మేజర్‌గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,భానుముక్కల పరపతి సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లెల్ల శంకర్‌రెడ్డి,బండి బ్రహ్మనందరెడ్డి,యర్రగుడి సుబ్బారెడ్డి,సైకిల్‌షాప్ మహబూబ్ వలి,16వ వార్డుమెంబర్ జి.టి.వెంకట్రామిరెడ్డి, జి.టి.శ్రీవేణి, రమేష్,బూత్ కమిటీ కన్వీనర్లు జిఎం నజీర్,సునార్ ఇక్బాల్,కిషోర్,గౌండా కంబగిరి,గౌండా మహబూబ్ బాషా,అబ్బాస్,మురుజా, మహేది,రోడ్డు భవనాలశాఖ ఈఈ శ్రీధర్‌రెడ్డి,ఏఈ హుస్సేన్ గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

9 నుంచి స్కూళ్లకు సంక్రాంతి సెలవులు

నంద్యాల విద్య, జనవరి 7, ప్రభాతవార్తః రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలకు ఈనెల 9 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్ అదేశాలు జారీచేశారు.సెలవుల్లో తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరిగి పాఠశాలలు 19వ తేదిన పునఃప్రారంభం అవుతాయని పాఠశాలల్లో విలువైన వస్తువులు, ట్యాబ్‌లు, టివిలు, సంబంధిత కంప్యూటర్లు జాగ్రత్తగా చూసుకోవాలని అదేశించారు.

ఆళ్లగడ్డలో జరిగే రా కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేయండి

: తెలుగుదేశం పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తున్నారు

: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఏ బుడ్డా

: శ్రీశైలం నియోజకవర్గ ప్రజలను తరలించేందుకు హాజరైన ఇంచార్జీలు

ఆత్మకూరు జనవరి7,ప్రభాతవార్త: ఈనెల 9వతేదిన నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరగబోయో రా కదిలిరా బహిరంగ సభను విజయవంతం చేసేందుకు శ్రీశైలం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ఉమమహేశ్వరనాయుడు, శ్రీశైలం నియోజకవర్గం అబజ్వర్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి రా కదలిరా బహిరంగ సభను రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో చేపట్టడంతో రాష్ట్ర ముఖ్యమంత్రికి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డికి భయం పడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో వైసిపి ప్రభుత్వం విఫలమైందని వివరించారు. ఈ బహిరంగ సభకు నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున్న హాజరు కావాలని మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గం మండల నాయకులు పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, అన్నారపు శేషిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరుకు నారా భువనేశ్వరి

– గోపాల్ కుటుంబానికి పరామార్శ

పెద్దకడబూరు,జనవరి 7,ప్రభాతవార్త: చంద్రబాబు అక్రమ అరెస్టును చూసి తట్టుకోలేక మృతి చెందిన టిడిపి కార్యకర్త గోపాల్ కుటుంబాన్ని టిడిపి అధినేత చం ద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 10వ తారీఖున పెద్దకడబూరుకు రానున్నారు.ఇందుకు సంబంధించి టిడిపి నేతలు నరవ రమాకాంత్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డిలు మృతి చెందిన గోపాల్ ఇంటికి వెళ్ళే రూట్‌ను ఆదివారం సాయంత్రం పరిశీలించారు.అలాగే మృతుని ఇంటికి వెళ్ళి గోపాల్ కుటుంబసభ్యులకు తెలియజేశారు.భువనేశ్వరి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని టిడిపి నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యేసేపు,దశరథరాముడు,నరసన్న తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపములాగా మారిన రాష్ట్ర ముఖ్యమంత్రి మానస పుత్రికలు

నంద్యాల,జనవరి 7,ప్రభాతవార్తప్రతినిధి: నాటి తన తండ్రి రాజన్న చేసిన అబివద్దిని తనదన్నె విదముగా రాష్రాన్ని అన్నివిదాఅ అన్ని రంగాల్లో చేసి చూసిస్తాని సంక్షేమమే కాదు అబివృద్ధి అనే పదానినికి రూపకల్ప చేసి నాటి నాటి రాజన్న నిర్మాణము చేపటింటన ఇందరమ్మ కాలనీలక ఉ ధీటుగా జగనన్న కాలనీలు నిర్మాణ చేస్తానని చెప్పి ఎంతో అర్బాటముగా శంకుస్థానలు చేసిన జగనన్న కాలనీలో చాలా చోట్ల వెల వెళ బోతున్నాయి. కొన్నిప చోట్ల అసలు నిర్మాణము జరుగ పోగా మరికొన్ని చోట్ల అసులు ఇల్ల నిర్మాణమున కు సరి అయిన స్థలాలు లేక, ఉన్నచ్చో నిర్మాలు అసలు ప్రారంభించక పోవడము ప్రారంబించిన చోట కోట్లు ఖర్చు చేసి ఏర్ ్పాటు చేసిన మౌలిక వసకులు సరిగా లేక పోవడముతో లబ్దిఆరులు ఇబ్బందులు పడడము జరుగుతోంది. మరిన్న చోట్ల ప్రభుత్వం లబ్దిదారుల ఇల్లనిర్మాణము కోసం ఏర్పాటు చేసిన నీటి వసతులు ఫెయిల్ కావడముతో నానా కష్టాలు పడుతుండటముతో జనగన్న కాలనీలో చెరువులను తలపిస్తున్నాయి. అలాంటిదే మండల కేంద్రమైన బండిఅత్మకూరులో చోట చేసుకుంది.పూర్తి వివరాలోకి వెల్లితే అత్మకూరు నియోజక వర్గంఓలని మండల కేంద్రమైన బండిఅత్మకూరులో జనగన్న పేరుమీద లబ్దిదారులకు ఇళ్ల/ మంజూరు చేశారు అందులో ఇల్ల నిర్మాణము కోసం మౌలిక వసతల్లో బాగమైన అత్యంత మౌలిక వసతి అయిన బోరు నిర్మాణము చేపట్టారు.ఇందులో కొంత మంది లబ్దిదారులు ఇల్ల నిర్మాణము చేపట్టారు.ఈ కాలనీలో 100మందికి పైగా ఇల్ల నిర్మాణము చేపట్టారు. కొందరు నిర్మాణముబేస్ వరకు మరికొందరు రన్‌టల్ వరకు సాగాంది.అయితే ఇక్కడ నిర్మాణాలు చాలా వరకు అగి పోవడము జరిగింది.ఎందుకంటారాఅక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీట ఇబోరు లీకేజి కావడముతో ఈనిర్మాలు చాలా వరకుఅగి పోయాయి. 100కు పైగా నిర్మాణాలు అంటేదాదాపు ఒక ఊరుమాదిరగా ఉంటుంది.అయితేబోరుని నీర లీకేజి కావడముతో నిర్మాణాల్లో మోకాటి లోతగు నీరు దర్శనము ఇస్తుంది. నిత్యము నీరు లీకేజి అవుతుండముతో కాలనీలోలని ఒక బాగము మొత్తం చెరువును తలపిస్తుంది, దీనికి తోడు కాలనీ సమీనములోకస్తూరీ బా పాంఠశాల ఉన్నది. పాటశాలలో నుండి వచ్చే వ్యర్థాదా నీరు మొత్తం కాలనీలోకి వస్తుంది.దీనితో రెండు ఏకం కావడముతో కాలనీ మొత్తం జలమయము అయింది. దీనితో నిర్మాణాలు పూర్తిగ నిలిచి పోయాయి.కసు ్తరిబా పాటశాల్లోని మురికి నీటి వల్ల కాలనీ మొత ్తం దుర్గందము వాసన వెలువడుతుంది. అక్కడ విద్యార్థిల బాత్‌రూం, లెట్రిన్‌ల నుండి వస్తున్న నీటి వల్ల కాలనీ మొత్తం దుర్భరంగా మారింది. ఇక్కడి నివాసము ఉండాలంటేనే భయం భయంగా ఉందని కాలనీ వాసులు అంటున్నారు. చివరకు నిర్మాణాలు చేస్తున్న బేల్‌దారులుసైత ఉ అక్కడ పనులు చేయడానికి రావడముతో లేదు. ఈవిసయాలను పలుమార్లు అశాఖ అదికారులకు తెలిపిన ప్రయోజనము శూన్యమయిందని అంటున్నారు. దీనితో జగనన్న లక్ష్యం నీరు గారి పోతుంది. ఇప్పటికై జిల్లా స్థాయి అదికారులు కలుగు

బావిలో పడి వ్యక్తి మృతి

– ఒంటెడుదిన్నెలో విషాదం

గోనెగండ్ల జనవరి 7 ప్రభాతవార్త : గోనెగండ్ల మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో ఆదివారం గ్రామానికి చెందిన వడ్డె వెంకటరాముడు (42) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు పాడుబడ్డ బావిలో పడి మృతి చెందాడు.గ్రామస్థులు,పోలీసులు,మృతుని బంధువులు అందించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన వడ్డె వెంకటరాముడు అలియాస్ గణపతికి భార్య పద్మవతి,సురేంద్ర,ఉరుకుందు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు.అదివారం గ్రామ శివార్లలో ఉన్న పాడుపడ్డ బావిలో చేపలు పట్టెందుకు గాను వెంకటరాముడు,కుమారుడు ఉరుకుందు కలసి వెళ్లారు

బావిలో చేపల కోసం వల వేశారు.అయితే వెంకటరాముడికి ఈత రాదు.బావిలో వల వేసిన సమయంలో ప్రమాదవశాత్తు వెంకటరాముడికి పిట్స్ రావడంతో స్పృహ కోల్పోయి కాలుజారి బావిలో పడిపోయాడు.దీన్ని గమనించిన కుమారుడు ఉరుకుందు గ్రామంలోకి వెళ్లి కేకలు వేయగా గ్రామస్థులు వెళ్లి చూసే సమయానికి వెంకటరాముడు నీటిలో మునిగి పోయాడు.అక్కడి వారు ఎంత ప్రయత్నించినప్పటికి ఫలితం లేకుండా పోయ